సైబర్ నేరాల బారిన పడకుండా

# యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిపి డా॥ అనురాధ

సిద్దిపేట అర్బన్, మే 11,ప్రభాతవార్త : సైబర్ నేరాల బారిన పడకుండా యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..కొత్త నంబర్ల నుంచి వచ్చే కాల్స్, లింక్స్,ఎపికె మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీపీ డాక్టర్ అనురాధ అన్నారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశ్యతో వివరికి కుటుంబాలు,జీవితాలను ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే గంటలోపు టోల్ ఫ్రీ నంబరు 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా వేదికగా వేధిస్తే తక్షణమే పోలీసును సంప్రదించాలన్నారు. లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. లాటరీ అఫర్లంటూ వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలలో

# అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

హుస్నాబాద్ రూరల్/అక్కన్నపేట, మే 11 (ప్రభాతవార్త) : తెలంగాణ గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలలో(బాలికలు) 2025-2026వ విద్యా సంవత్సరానికి ఇంటర్ మీడియట్ లో అడ్మిషన్ పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ వరంగల్, కరీంనగర్ ఇంచార్జ్ డిఎస్ వెంకన్న ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల అక్కన్నపేట (హుస్నాబాద్) కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిరిసిల్లలో ఎంపిసి, బైపిసి,ఏటీ, మానాల (వేములవాడ లో) ఎంపిసి, బైపిసి , మంథనిలో ఎంపిసి, బైపిసి గ్రూపులలో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ఆసక్తి గల పదవ తరగతి పూర్తి చేసిన బాలికలు గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల బాలికలు సిరిసిల్లలో ఈనెల 16వ తేదీన కౌన్సిలింగ్‌కు ఒరిజినల్ ధృవ ప్రతాలతో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాల కొరకు 8333925362 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

# నేడు మరోసారి తైబజార్ వేలం

**ముచ్చటగా మూడుసార్లు రద్దు...నేడైనా వేలం జరిగేనా...?**

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 11, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ తైబజార్ వేలం పాట నేడు మరో మారు నిర్వహించనున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను తైబజారు వేలము వేయుటకు గత మార్చి 31న ముగిసిన తైబజార్, ఏప్రిల్ 1 నుండి మళ్లీ కొత్తగా మొదలుకావాల్సింది. కానీ వేలం పాట కోసం తేది 25,03,2025, తేది 16.04.2025 రెండుసార్లు వేలం నిర్వహించగా ఇట్టి వేలములో ఎవరు డిపాజిట్ చెల్లించనందున వేలము వాయిదావేసారు. ఆ తర్వాత తేది 24.04.2025 నాడు నిర్వహించిన తెబజారు వేలము కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగినది. అందుకోసం మరోమారు తిరిగి తేది 12.05.2025 సోమవారము రోజున మధ్యాహ్నం 12.00 లకు పురపాలక సంఘ ఆవరణలో వేలము నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎం. దేవేందర్ ప్రకటన జారీ చేశారు. అయితే ఈసారైనా తైబజార్ వేలం సజావుగా సాగుతుందా...? అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే సుమారు నెలకు పైగా తైబజార్ రుసుము వసూలు చేయక, మున్సిపాలిటీకి ఆదాయం రాలేదు. కారణాలు ఏవైనా తైబజార్ వేలం పాట పూర్తయితే కనీసం ఇప్పటినుండైనా మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందని అంటున్నారు. అయితే తైబజార్ వేలం ఆలస్యం అయినందున ఈ వేలం పాటను 16.5.2025 నుండి 15.5.2026 వరకు తైబజారు వసూలు చేయుటకు ప్రకటన జారీ చేశారు. కావున రేపు సోమవారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు రామాయంపేట పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో వేలం పాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున ఆసక్తిగల వారు ఉదయం 10 గంటల వరకు సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించి ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసినదిగా కమీషనర్ ఎం. దేవేందర్ తెలిపారు.

# సిపిఐతోనే ప్రజా సమస్యల పరిష్కారం

**జిల్లా కార్యదర్శి మంద పవన్**




అకునూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

**చేర్యాల, మే 11, ప్రభాతవార్త :** సిపిఐతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ తెలిపారు. ఆదివారం సిపిఐ 5వ మహాసభల సందర్భంగా ఆకునూరు గ్రామంలోని అంగడిబజార్ నుండి కచ్చిర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి జెండాను ఎగురవేశారు. అనంతరం మంద పవన్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మోడి చేస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతు న్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను శ్రామిక వర్గం తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్‌రెడ్డి, నంగి కనకయ్య, సత్తయ్య, బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ, పోషబోయిన పరమశేఖర్, కడుదూరి పుల్లారెడ్డి, బోయిని మల్లేశం, మీనుగు బాలరాజు, అమరగొండ నర్సింహులు, భూర్గుల వీరయ్య, తోకల వెంకటేశ్ యాదవ్, దొమ్మాట వినయ్, ఎర్ర అశోక్,నంగి అనిల్,కల్లెం రాములు, బురా సీతారాములు, గుడిసె మల్లేశం,కోయినేని యాదయ్య,కోయినేని మహేందర్, వినయ్, కడారి రాజు,నర్సయ్య,భాస్కర్ సాయిబాబా ఉన్నారు.

# ఏడుపాయలలో భక్తుల కోలాహలం



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు(ఇన్‌సెట్‌లో దుర్గామాత)

**పాపన్నపేట, మే 11, ప్రభాతవార్త:** ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో ఆదివారం పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో కోలాహలం నెలకొంది. వేసవి సెలవులు,ఆదివారం సెలవుకావడంతో సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. వీరు మంజీరా స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో చంద్రశేఖర్ సిబ్బంది శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాం, బత్తిని, నర్సింలు, రాజు, వరుణాచారి చర్యలు తీసుకున్నారు. కాగా వేదపండితులు శంకరశర్మ, పార్థివశర్మ, రాముశర్మ, నాగరాజుశర్మ తదితరులు పూజలు నిర్వహించారు, ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ సిబ్బందితో ప్రత్యేక బందో బస్త్ చర్యలు తీసుకున్నారు.

# కాటేజీల నిర్మాణానికి రూ.15 లక్షల విరాళం

**కొమురవెల్లి, మే 11, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్మించే 100 కాటేజీలో ఒక్కొక్క కాటేజీకి రూ.15 లక్షల విరాళంగా నిర్ణయించారు. అందులో భాగంగా హైదారాబాద్ దోమల గూడకు చెం దిన ఉప్పల కోటేశ్వరరావు,స్వతంత్ర దంపతులు రూ.15 లక్షల చెక్కును ఆదివారం ఆలయ ఈవో అన్నపూర్ణకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందులకు రావాలని ఈవో అన్నపూర్ణ కోరారు. కార్యక్రమంలో ఓఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఎఈ భాస్కర్‌రావు, విజయ్‌కుమార్, కంప్యూటర్ అపరేటర్ శ్రీనివాస్,అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఉన్నారు.



విరాళం అందిస్తున్న దృశ్యం

# కక్షపూరిత ఆరోపణలు మానుకో : చింతా గోపాల్



మాట్లాడుతున్న చింతా గోపాల్

**సంగారెడ్డి, మే 11 ప్రభాతవార్త:** సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోదరుడైనందున మా విస్తృత ప్రజాసేవను చూసి ఓర్వలేక మనసులో ఏదో దాచుకొని మాపై చేస్తున్న నిరాధార ఆరోపణలలో నిజం లేదని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్ అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పటేల్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చింతా గోపాల్ మాట్లాడుతూ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్యనారాయణకు గతంలో వ్యవసాయం చేసుకోవడానికి ఇచ్చిన అసైన్డ్ భూమిలో వ్యవసాయానికి బదులుగా ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి సంపాదనే ధ్యేయంగా అక్కడ షెడ్లు నిర్మించి వ్యాపారం చేయుచున్నాడు. ఈ విషయమై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్‌కు వారిపై చర్యలు తీసుకోవాలని మా పార్టీ కార్యవర్గ సభ్యులంతా కలిసి వినతిపత్రం ఇచ్చాం. తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి అధికారంలో ఉన్నామని అహంతో నన్ను దిగజార్చాలని నిరాహార ఆరోపణలు చేస్తున్నాడు. తాను ఇల్లు నిర్మాణం చేయుచున్నందున గత్యంతరం లేని పరిస్థితిలో ప్రస్తుతం ఉన్న ఇంటికి రోడ్డు పక్కనగల కొద్దిపాటి స్థలంలో తాత్కాలికంగా లిఫ్ట్ ఏర్పాటు చేసుకుంటున్నాను. ఈ విషయమై మూడు నెలలలో తిరిగి తీసివేస్తానని మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం కూడా ఇచ్చాను. ఇదిచూచి ఓర్వలేని సత్యనారాయణ నేను రోడ్డును ఆక్రమించుకున్నానని తీవ్ర ఆరోపణలు చేయుచున్నాడు. గతంలో వ్యవసాయ అవసరాల కోసం పట్టా భూములలో మాలకుంటను ఏర్పాటు చేసుకున్నారని, 1996లో చింతా ప్రభాకర్ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు వారి నుండి కొనుగోలు చేసి అక్కడ సదాశివ ఎన్క్లేవ్ వెంచర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వెంచర్‌కు ఆమోదం తెలిపినప్పుడు నేను సత్యనారాయణ కూడా కౌన్సిలర్లుగా ఉన్నామని గుర్తుచేశారు. ఈ కుంటను కబ్జా చేసిన వారమైతే తర్వాత సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడైనా ఎందుకు అడ్డుకోలేదని అన్నారు.ఏదో విధంగా నన్ను దిగజార్చాలని ఉద్దేశంతో నాపై రోజుకు ఒక కొత్త నిరాధార ఆరోపణలు చేయుచున్నాడు. సర్వే నెంబర్ 592/1/2/1 అసైన్డ్ భూమి బఫర్ జోన్ లో కూడా ఉందని నేషనల్ హైవే రోడ్డుకు పక్కనే ఉండడంతో హైవే రూల్స్‌కు వ్యతిరేకంగా ఆక్రమించుకొని సత్యనారాయణ వ్యాపారం చేయుచున్నాడని చింత గోపాల్ అన్నాడు ప్రభుత్వము వెంటనే స్పందించి అసైన్డ్ భూమిలో చేస్తున్న వ్యాపారాలను తొలగించాలని విజ్ఞప్తి చేయుచున్నాను. మిలటరీలో చేసినందుకు ప్రభుత్వం ఆ భూమి తనకు ఇచ్చిందని చెప్తున్న సత్యనారాయణ సంబంధిత పత్రాలు చూపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ మాజీ కౌన్సిల్ సభ్యులు అంజయ్య, మాజీ కౌన్సిలర్లు శివకుమార్ వీరేశం ఇంద్ర మోహన్ గౌడ్ సాతాని శ్రీశైలం విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీరామ నామానికి మించిన స్మరణ లేదు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**



హనుమాన్ మాలధారణ స్వాముల పూజ, భజనకార్యక్రమంలో పాల్గొన్న హరీష్‌రావు, దుర్గాప్రసాద్‌స్వామి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీరామ నామం కి మించిన స్మరణ లేదని..అతిబలవంతుడు ఆత్మస్థైరాన్ని ఇచ్చే వాడు హనుమంతుడని..హనుమాన్ దీక్షకు బీజం వేసింది సిద్దిపేట అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి హనుమాన్ మాలధారణ స్వాముల పూజ, భజన కార్యక్రమంలో హనుమాన్ దీక్షా పీఠాదిపతులు శ్రీ దుర్గాప్రసాద్ స్వామి వారితో కలిసి పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో పుట్టిన హనుమాన్ దీక్ష ఎల్లలు దాటిందన్నారు. సిద్దిపేట మట్టి గొప్ప సంకల్ప బలం నిస్తుందని సిద్దిపేటలో అరంభించిన ఏవైనా సిద్దిస్తాయన్నారు. శ్రీరామ నామం..హనుమాన్ స్మరణలో ఉన్న శక్తి బలం దేనిలో లేదన్నారు. హనుమాన్ స్వాముల సర్మణ..మీ అకుంటిత దీక్షా ఫలితమే ప్రేరేపిత టెర్రరిస్టులు వెనక్కి తగ్గరన్నారు. హనుమాన్ స్వాముల దైవంతో సమానం..మీ మానసిక ఈ దీక్షా సమాజ శ్రేయస్సుకు మీ మానసిక ప్రశాంతకు ఎంతో మేలు చేస్తుందన్నారు. హనూన్ దీక్షా పీఠాది పతులు శ్రీ దుర్గా ప్రసాద్‌స్వామి మాట్లాడుతూ హనుమాన్ మాల నేడు ఎల్లలు దాటిందన్నారు. హనుమాన్ స్మరణకు మించిన శక్తి లేదన్నారు. హనుమాన్ మాలధారణ మనస్సుకు ప్రశాంతతనిస్తుందన్నారు. అనంతరం స్వామి వారి మంగళ శాసనలు తీసుకున్నారు. శ్రీరామనామంతో క్యాంపు కార్యాలయం మార్మోగింది. స్వాములకు తాంబులాన్ని,పాలు,పండ్లు బిక్షను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హనుమాన్‌స్వాములు,బిఆర్ఎస్ శ్రేణులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి మండలి సభ్యులు

# అనుమతి లేని ఆస్పత్రులలో తనిఖీలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి (టీజీఎంసీ) అధ్యక్షుడు డా. మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో, సంగారెడ్డి జిల్లాలో అర్హతలేని వ్యక్తులు మోడరన్ మెడిసిన్ ప్రాక్టీస్ చేస్తున్నారన్న ప్రజల ఫిర్యాదులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో టీజీఎంసీ వైస్ చైర్మన్ డా. జి. శ్రీనివాస్, ఎథిక్స్ కమిటీ చైర్మన్ డా. కిరణ్ కుమార్, టీజీఎంసీ సభ్యులు డా. ఆనంద్, డా. విష్ణు, డా. సన్నీ దేవిస్, డా. రాజీవ్, డా. హారికా, డా. శిరీష్, డాక్టర్లు డా. చక్రపాణి, డా. హరికుమార్ గౌడ్ పాల్గొన్నారు. మొత్తం ఐదు బృందాలు ఈ తనిఖీలను నిర్వహించాయని వారు తెలిపారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని మల్కాపూర్, సదాశివపేట, ఓల్డ్ బస్ స్టాండ్ సంగారెడ్డి, నార్సాపూర్, దౌల్తాబాద్, కొం కోలె, ఇన్‌స్నాపూర్, జహీరాబాద్. ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారిలకు నివేదిక సమర్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# అన్నదాన సేవా సమితి సేవలు అమోఘం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట రూరల్, మే 11,ప్రభాతవార్త :** మంచు కొండల్లో సిద్దిపేట కేదార్ నాథ్ అన్నదాన సేవ సమితి సేవలు అమోఘమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అన్నప్రసాదం ఎల్లల్లో చాటి చెప్పారని ఈ సందర్భంగా కేదార్ నాథ్ సేవా సమితి సభ్యులను అందులో పాలు పంచుకన్న వారిని ఆయన ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో అభినందించి శాలువాలతో ఘనంగా సత్కారిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ సేవానే మాధవ సేవాగా భావిస్తూ కేదార్ నాథ్‌కు వచ్చే భక్తులకు అన్న దానం చేయడం గొప్ప సేవా లన్నారు. ఎముకలు వీరిగే చలిని సైతం లెక్క చేయకుండా మంచు కొండల్లో 10 రోజులు కేదార్‌నాథ్‌లో అన్నదానం సేవలో భాగ స్వాములు కావడం గొప్ప విషయమన్నారు. కేదార్‌నాథ్ సేవా సమితికి నా సంపూర్ణ సహకారం ఎప్పుడు నఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, కేదార్‌నాథ్ అన్నదాన సేవా సమితి ప్రతినిధులు చీకోటి మధుసూదన్, కాచం కాశీనాథ్, గంప శ్రీనివాస్, మంకాల నవీన్ కుమార్, నందిని శ్రీనివాస్, అయితా రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణ్‌రాజ్ శేరికర్ పరామర్శించిన మాజీ ఎంపి బీబీ పాటిల్

**సిర్గాపూర్, ప్రభాతవార్త మే 11 :** సిర్గాపూర్ మండల పరిధిలోని మాజీ ఎంపీ శ్రీ బిబి పాటిల్ నారాయణఖేడ్ లో భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా రాష్ట్ర ఈసీ సభ్యుడు అరుణ్‌రాజ్ శేరికార్ గారిని వారి నివాసంలో పరమర్శించారు వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది వారితో పాటు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ నాగల్గిద్ద అధ్యక్షుడు రాజశేఖర్ పాటిల్ బీజేవైఎం కన్వీనర్ పట్నం మాణిక్యం జ్ఞానేశ్వర్ పరామర్శించారు.

# యువత క్రీడలపై దృష్టి సారించాలి : బట్టు అంజిరెడ్డి



క్రీడలను ప్రారంభించి మాట్లాడుతున్న డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

**మర్కుక్, మే 11 (ప్రభాతవార్త):** యువత దురల వాట్లకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో వేసవి సెలవుల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రామచంద్రం, పిఏసిఎస్ చైర్మన్ కమ్మరి బాలరాజులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో యువత వేసవి సెలవుల సందర్భంగా చెడు అలవాట్లకు అలవాటు కాకుండా క్రీడలపై ఆసక్తి కలిగించేలా క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నత స్థానానికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొని తాత్కాలికంగా యుద్ధం నిలిపివేయడంతో సొంత గ్రామానికి వచ్చిన జవాన్ నరేష్‌సింగ్‌ను ఘనంగా సన్మానించారు. యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్‌లకు ఒక నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, మర్కుక్ మాజీ సర్పంచ్ భాస్కర్, కబడ్డీ క్లబ్ అధ్యక్షుడు కృష్ణ, నాయకులు గీసు మల్లేశం, పరశురామ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నాచగిరి క్షేత్రంలో భక్తుల సందడి

**వర్గల్, మే 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ్మాస్వామి క్షేత్రం భక్తులతో సందడిగా మారింది. వేసవి సెలవులు, ఆదివారం సెలవు కాగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లిం చుకున్నారు. నరసింహస్వామి జయంతిని పురస్కరించుకొని యజ్ఞాచా ర్యులు శ్రీమాన్ అచ్యుతరామన్ ఆధ్వర్యంలో మూలమంత్ర హవనము, మహా పూర్ణాహుతి, శతఘటాభిషేకము నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ సిబ్బంది, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# రెండు బైక్లు ఢీ..ఒకరి మృతి

**పాపన్నపేట, మే 11,ప్రభాతవార్త:** పాపన్నపేట మండలం కుర్తివాడ వద్ద ఆదివారం రెండు బైక్లు ఢీకొన్న సంఘటనలో ఒకరు చనిపోగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. కుర్తివాడ గ్రామానికి చెందిన కర్రెల శేఖర్ (60) ప్రతి రోజు హనుమన్ ఆలయం వద్ద వరిసరాలు శుభ్రం చేస్తుంటాడు. ఆదివారం టీవిఎస్ మోపెడ్పై కుర్తివాడ నుండి పావన్నపేట వైపు మళ్ళుతుండగా, మిన్పూర్ గ్రామం నుండి మెదక్ వైపు వెళ్తున్న గ్లామర్ బైక్ ఢీ కొట్టింది. దీంతో కర్రెల శేఖర్కు,బైక్పై ఉన్న కిష్టయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని మెదక్ ఏరియా ఆనుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతు కర్రెల శేఖర్ మృతి చెందగా, తీవ్ర గాయాల పాలైన కిష్టయ్యను మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆనుపత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు భార్యలు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యావు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**సిద్దిపేట అర్బన్, మే 11,ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన సిద్దిపేట టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిచెన్న అకాంక్ష(24) 7 యేండ్ల క్రితం కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెన్న పవన్‌ను ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలిపారు. పెద్దలు అభ్యంతరం తెలపడంతో వివాహం అనంతరం సిద్దిపేట పట్టణంలోని హనుమాన్‌నగర్‌కులో నివాసముంటున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో కట్నం డబ్బులు కావాలని భర్త పవన్ అకాంక్షను వేధింపులకు గురి చేయగా పలు మార్లు పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగాయని వివరించారు. 5 తులల బంగారంతో పాటు రూ.2.50 వేలు ఇతర సామాన్లను ఇప్పించినట్లు తెలిపారు. భర్త పవన్ బాగా మద్యం తాగి అకాంక్షను కొట్టేవాడని ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఫోన్ చేసి తమ కూతురు పరుగుల మందు తాగి చనిపోయిందని చెప్పడంతో చూడగా మృతదేహంపై అనుమానస్పదస్థితిలో దెబ్బలు ఉన్నాయని తెలిపారు. వెంటనే టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అకాంక్షకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# నార్కోటిక్ డాగ్స్‌తో విస్తృతంగా తనిఖీలు



నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహిస్తున్న వన్‌టౌన్ పోలీసులు

**సిద్దిపేట అర్బన్, మే 11,ప్రభాతవార్త :** గంజాయి ఇతర మత్తు పదార్థాలపై సిద్దిపేట వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని పాత బస్టాండు,కొత్త బస్టాండు,కోమటిచెరువు తదితర ప్రాంతాల్లో ఆదివారం సీపీ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు నార్కోటిక్ డాగ్స్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణ కై నార్కోటిక్స్ డాగ్స్ తో అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్‌షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మితే చట్ట ప్రకారం కేసులు తప్పవని హచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే వెంటనే డయల్ 100కు లేదా టోల్ ఫ్రీ నంబరు 1908కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కొమురయ్య, సిబ్బంది,డాగ్ స్క్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పట్టణంలో..

**గజ్వేల్, మే 11 (ప్రభాతవార్త):** పట్టణంలోని బస్టాండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, హనుమాన్ టెంపుల్ రోడ్‌తో పాటు పట్టణ శివారు ప్రాంతాల్లో ఆదివారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం పట్టణ శివారు ప్రాంతంతో పాటు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా, అక్రమంగా రవాణా చేసినా, పాన్ షాపుల్లో, ఇతర షాపుల్లో విక్రయించినా చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినట్లు తెలిస్తే డయల్ 100కు లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉమారెడ్డి, పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీ చేస్తున్న పోలీసులు

## సైనికుల క్షేమం కోసం బిజెపి నాయకుల పూజలు

**మేడ్చల్, మే 11. ప్రభాతవార్త** ః శత్రు దేశంపై విరోచిత పోరాటం చేస్తున్న దేశ సైనికుల సంక్షేమం కోసం అదిష్టాన ఆదేశాల మేరకు మేడ్చల్ మున్సిపాలిటీలోని దాక్షాయని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం మున్సిపల్ బిజెపిఅధ్యక్షురాలు శైలజా హరినాథ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పహల్గామ్ ఘటనకు ప్రతీకారంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారత సైన్యం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను అంతం చేయడంతో పాటు పాకిస్థానీ సైనికుల దాడులను తిప్పి కొడుతూ దేశాన్ని కాపాడుతున్న సైనికులు సంక్షేమంగా ఉండాలని నాయకులు వేడుకున్నారు. దేశ సైనికులు, వారి కుటుంబాల బాగుండాలని పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, నాయకులు శ్రీకాంత్, ప్రేమ్‌దాస్, లక్ష్మణ్, అర్జున్, పుష్పారెడ్డి, బాబు రాజు, నర్సింగ్ రావు, వెంకటేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ కార్యవర్గ కమిటీ ఎన్నిక

**చేర్యాల, మే 11,ప్రభాతవార్త :** బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆదేశాల మేరకు చేర్యాల పట్టణ కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం బిజెపినాయకులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో పట్టణాధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కమిటీని నియమించారు. ఉపాధ్యక్షులు కొట్టె చంద్ర మౌళి, వలిమే బాపురావు, మిట్టపల్లి వెంకట్‌రెడ్డి, వలిమే సావిత్రి, ప్రధాన కార్యదర్శులు పంగ సిద్ధులు, కలకుంట్ల మనీష్, కార్య దర్శులు తుప్పతి రమేష్, వెలుగల వినయ్, వంగ ప్రదీప్, బి.పద్మ, ట్రెజరర్ తడక లక్ష్మణ్‌తోపాటు 34 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## పేద వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**జగదేవ్‌పూర్, మే 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన సఫాయి కార్మికురాలు సరికెని లక్ష్మి బాలమల్లుల కూతురు శ్రీలత వివాహానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ ఆదివారం పుస్తెమట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుమెంబర్ ఎర్రోళ్ల పరశు రాములు, సైదిగారి యాదగిరి, లక్ష్మణ్, యాదగిరి, నర్సింలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:** జిల్లాలో సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారుల సూచించారు. సోమవారం పరిగి,వికారాబాద్‌లలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ పర్యటనలో భాగంగా చేపట్టాల్సిన వివిధ అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆదివారంటెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలు వివరిస్తూ మొదటగా మంత్రి మధ్యాహ్నం 12.30 గంటలకు పరిగి పట్టణ కేంద్రంలో వంద పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు భూమిపూజ నిర్వహిస్తారని,అనంతరం వికారాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య అధికారులతో ఆసుపత్రుల పనితీరు, సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభోత్సవం చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతుల ప్రధానం



అలియాబాద్‌లో క్రికెట్ పోటీల విజేతలకు ట్రోఫీ, నగదుబహుమతులను ప్రధానం చేసిన ఆర్గనైజర్ కె.కృష్ణారెడ్డి, నాగమల్లారెడ్డిల, పలువురి దృశ్యం

**శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త:**
అలియాబాద్ గ్రామంలో రెండు రోజుల పాటు జరిగిన క్రికెట్ పోటీల్లో విజేతలకు ట్రోఫీని, నగదు బహుమతులను అందజేశారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోక్రికెట్‌పోటీలు, ముగింపు కార్యక్రమం ఆర్గనైజర్లు కె.కృష్ణారెడ్డి, నాగమల్లారెడ్డిలు,పలువురు టీమ్ సభ్యులు పాల్గొన్నారు. సాయిరామ్ టీమ్ సభ్యులుగా ఉండి గతంలో వివిధ కారణాలతో మృతిచెందిన కె.ధర్మేందర్, జి.రమేశ్, ఎస్.శ్రీరాములుల జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్స్‌ను నిర్వహించటం జరిగిందని నిర్వాహకులు కె.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ క్రికెట్ పోటీల్లో 12టీమ్‌లు పాల్గొన్నట్లు ఈ టీమ్‌లలో విన్నర్ టీమ్‌కు ట్రోఫీ, నగదు 5వేల రూపాయలు, రన్నర్ టీమ్‌కు కప్, 2,500రూపాయలు శ్రీహరి,సుధీర్‌లు నగదు బహుమతిని ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రికెట్ పోటీల్లో యువకులు ఉత్సాహంగా రెండు రోజుల పాటు పాల్గొన్నట్లు సహకరించిన యువతకు కె.కృష్ణారెడ్డి, నాగమల్లారెడ్డి,పలువురు టీమ్ సభ్యులు దన్యవాదాలు తెలిపారు. విన్నర్, రన్నర్‌గా నిలిచిన క్రికెట్ టీమ్ సభ్యులను వారు అభినందించారు.

## పేద, మధ్యతరగతి ప్రజలకు సిఎం సహాయ నిధి అండ

..టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్
..బాధితులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, పార్టీ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, తదితరుల దృశ్యం

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త :అనారోగ్యంతో ఉన్న పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవల కోసం ప్రభుత్వం సిఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌కు చెందిన తలగామ గోపాల్కుఉ 32,500రూపాయల చెక్కు, బాబగూడ గ్రామానికి చెందిన దాసరి బల్వంత్‌రెడ్డికి 43వేల రూపాయలు ఆర్థిక సహాయంగ సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరూ కావటంతో వారికి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, ఆపదలో ఆదుకుంటుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిటలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, రామాలయం ధర్మకర్త జి.హరికృష్ణ, నాయకులు బి.భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ సందీప్‌కు నివాళులు



**ఘట్‌కేసర్, మే 11, ప్రభాతవార్త:** రిజర్వేషన్ల ద్వారానే ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు అవకాశం కల్గిందని ఆర్టీసీ చెంగిచర్ల డిపో కంట్రోలర్ కందకట్ల సుదర్శణ్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద ్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 213వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. సుదర్శణ్‌రెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ-చత్తీస్‌ఘడ్ సరిహద్దులో కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ఘట్‌కేసర్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన తిక్క సందీప్ ప్రాణాలు కోల్పోగా ఆయన ఫ్లెక్సీకి ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ సభ్యులు పూలదండ వేసి నివాళులు అర్పించారు. దేశంలో శాంతి నెలకొల్పేందుకు జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా పోలీసు విధుల్లో తమ ప్రాణాలను త్యాగం చేసిన సందీప్ అమరుడై తమ గుండెల్లో శాశ్వతంగా ఉండి పోతారని పేర్కొన్నారు. సుదర్శణ్‌రెడ్డి మాట్లాడుతూ రాజా ్యంగం ద్వారా కుల, మతాలకు అతీతంగా లింగబేధం లేకుండా ధనిక పేద అనే తారతమ్యం లేకుండా వయోజనులైన ప్రతి ఒక్కరు పాలకులను ఎన్నుకునేందుకు ఓటు హక్కును కల్పించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగపీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యుజవన సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు బాల్‌రాజ్, రాజేశ్‌కుమార్, అంజనేయులు, గణేశ్‌గౌడ్, జగదీష్, సురేశ్‌గౌడ్, జహరుద్దిన్, రామేశ్వర్‌రావు, కృష్ణంరాజు, వెంకటేశ్వర్లు , నిఖిల్, విష్ణు, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పరిగికి ర్ర్టాషమంత్రి, స్పీకర్‌రాక : ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**పరిగిమే 11, ప్రభాతవార్త :** ఈనెల 12వతేది సోమవారం(నేడు) పరిగికి రాష్ట్రవైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమం,సైన్స్ అండ్‌టెక్నాలజీల శాఖమంత్రి దామోదర రాజనర్సింహ్మా, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌లు వస్తున్నట్లు ఎమ్మెల్యే,వికారాబాద్‌జిల్లాకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.ఆదివారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిగి పట్టణంలోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి సిఎం సహాకారంతో రూ.27కోట్లతో మంజూరీ అయిన నూతన భవన నిర్మాణానికి ఉదయం 11గంటల మంత్రి,స్వీకర్‌లుభూమిపూజ చేయనున్నట్లు ఆయనవివరించారు.100పడకల ఆసుపత్రిగా అవతరించి అత్యాధునిక సధుపాయాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పరిగి బ్లాక్‌ఏ అధ్యక్షులు పార్థసారధి,మార్కెట్‌కమిటీచైర్మన్ పరుషరాంరెడ్డి,నాయకులు కృష్ణ,లాల్‌కృష్ణ,ప్రసాద్,హనుమంతు ముదిరాజ్ పాల్గొన్నారు.

# మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో అక్రమ మద్యం అమ్మకాలు

✦డిసి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఫామ్‌హౌస్ పైదాడి
✦52 మద్యం బాటిల్లుసీజ్, 4 లక్షల నాన్‌డ్యూటి పై లిక్కర్ పట్టివేత
✦ ఎక్సైజ్ అధికారుల అదుపులో నిందితుడు

**మొయినాబాద్, మే,11, ప్రభాతవార్త :** పక్కా సమాచారంతో డిసి రంగారెడ్డి ఆదేశాల మేరకు దశరథ ఎక్సైజ్ సూపరిండెంట్ పర్యావేక్షణలో కృష్ణ ప్రియ, ఎఈఎస్ ఎనివాస్‌రెడ్డి, డిటిఎస్ శంషాబాద్ బృందంతో మొయినాబాద్ మండలంలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈపి1 లైసెన్స్ లేకుండా నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్ ఎన్‌డిపిఎల్, అక్రమ వినియోగం చేస్తున్నారని పక్కాసమాచారం మేరకు మొయినాబాద్ మండలంలోని గోలమారి ఫంక్షన్ నిర్వహణలో మద్యం వినియోగానికి అనుమతి తీసుకోకపోవడంతోపాటు నాన్‌డ్యూటీ ఎలిక్కర్ వినియోగం పై కేసు నమోదుచేసి 52 మద్యం బాటిల్లసీజ్ చేసినట్లు ఎక్సైజ్‌అధికారుతు తెలిపారు, ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రూపాయలు లక్షలు ఖర్చుపెట్టి పెద్దపెద్ద ఫంక్షన్ లు చేస్తారు.

వచ్చినఅతిథులకుతమ దర్ప చూపించుకోవడానికి మద్యం, మాంసం, బిర్యాని పెడతారు,, కాని తెలంగాన మద్యం వాడకుండా కొద్దిపాటి తక్కువ ధరలకు లభించే నాన్ డ్యూటి పై లిక్కర్ ను తెప్పించి వాడుతారు, దీనికి తోడు ఫంఓన్లలో మద్యం వినియోగించుకోవడానికి అవసరమైన అనుమతి ఎక్సైజ్‌శాఖ నుండి పర్మిషన్ తీసుకోకుండా విదేశీమద్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి బంధువులకు పెట్టి గోప్పలు చాటుకోవానికి తంటాలు పడుతూ ఉంటారు, అదే క్రమంలో అనుమతి లేకుండా నాన్‌పైడర్ లిక్కర్ వినియోగిస్తున్నారు, అనే సమాచారం మేరకు శంషాబాద్ డిటిఎఫ్ ఎక్సైజ్ పోలీసులు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో దాడి చేసి ఫంక్షన్‌లో వినియోగిస్తున్న 52 మద్యం బాలిలను సీజ్ చేయడంతో పాటు ఫంక్షన్ హాల్ పై కేసు నమోదుచేయడం చేశారు.

మొయినాబాద్ పరిధిలో గోలమారి అనేటువంటి ఫంక్షన్ హాల్‌లో ఒకకుటుంబంతమపిల్లల ఫంక్షన్ను నిర్వహించారు.

ఈ ఫంక్షన్‌కు వచ్చినటువంటి బంధువులకు అతిథులకు మద్యం మాంసం పెట్టుకోవడానికి పెట్టడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు, తెలంగాణ మద్యానికి బదులు ఢిల్లీ, డిఫెన్స్ మద్యం బాటిల్లను నాన్ డ్యూటి పేడ్ లిక్కర్‌ను వినియోగిస్తు, ఎక్సైజ్ అధికారులకు పట్టుబడింది, మద్యం బాటిల్లను సీఐ ప్రవీణ్ కుమార్, బృందం 52 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు, ఢిల్లికి చెందినటువంటి 50 బాటిల్లు బ్లాక్ లేబుల్, గోవాకు చెందిన నాలుగు డ్యూటి పేడ్ లిక్కర్, తెలంగాణకు చెందిన 3 లిక్కర్లు, 12 బీర్ బాలిల్లను ఎక్సైజ్ పోలీసులు ప్రవీణ్ కుమారన స్వాధీనం చేసుకున్నారు.

మద్యం వినియోగించిన వ్యక్తి పై కేసు నమోదు తోపాటు మద్యం వినియోగానికి లైసెన్సు తీసుకోకుండా ఫంక్షన్ నిర్వహిస్తున్నటువంటి ఫంక్షన్‌హాల్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు శంషాబాద్, ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణప్రియ తెలిపారు, ఎన్డిపిఎల్ మద్యాన్ని పట్టుకున్నటువంటి శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులనుఎక్సైజ్‌ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ అభినందించారు.



ఎక్సైజ్ అధికారుల దాడుల్లో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్ళు

మొయినాబాద్‌లో ఎన్నో ఫామ్‌హౌస్‌ల్లో ఇలాంటి అనుమతులు లేని మద్యం పార్టీలు విపరీతంగా జరుగుతాయని, వీకెండ్ వస్తే అంతే సంగతులు ఇష్టానుసారంగా మద్యం పార్టీలు జరుగుతాయని, చేవెళ్ళ ఎక్సైజ్ అధికారికి ఎన్నో మార్లు ఫోన్ ద్వార సమాచారం ఇచ్చేందుకు ఎన్నో మార్లు ప్రయత్నించారు, కాని ఏనాడు చేవెళ్ల ఎక్సైజ్ ఆఫీసర్ ఫోన్ ఎత్తినా, తిరిగి ఫోన్ చేసిన దాఖలాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు, మొయినాబాద్ ప్రాంతానికి ఎకైజ్ ఆఫీసర్ ఉన్నారా ఉంటే ఏ నాడు అందుబాటులో లేరని ఆరోపిస్తున్నారు, పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సామాన్యూలకు సైతం గత అధికారులు అందుబాటులో ఉన్నారని ప్రస్తుత అధికారి ఎవరికి అందుబాటులో లేకపోవడం పట్ల పైఅధికారులుచర్యలుతీసుకోవాలని కోరుతున్నారు.

# సృష్టిలో ఏమిచ్చినా తీర్చుకోలేనిది అమ్మ రుణం



: మాతృదినోత్సవం సందర్భంగా చీరల పంపిణీ, అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, యువైసీఎఫ్

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే11 :** అమ్మ.. జీవితం అంతా మార్గం చూపే ప్రేమకి, త్యాగానికి ప్రతీక. ఈ లోకంలో ప్రతి ఒక్కరి తొలి గురువు తల్లే. పుట్టిన నాటి నుండి నడక నేర్పే వరకు ప్రతి అడుగులో అమ్మ పాలుపంచుకుంటుంది. తల్లి ప్రేమకు సమానమైనది మరొకటి లేదని అనడంలో సందేహం లేదని, తల్లి మన కోసం చేసే త్యాగాలను, ఆమె నిరంతర ప్రేమను గుర్తు చేసుకుంటూ మాతృ దినోత్సవం అనేది ఒక ప్రత్యేకమైన రోజు అని, ఆరోజును పురస్కరించుకొని మాతృమూర్తులను సన్మానించుకొని నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి ప్రారంభించుకుంటున్న యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ (యువైసీ) అభివృద్ధి సాధించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

మాతృదినోత్సవం సందర్భంగా యువైసీ ఫౌండేషన్ లోగోను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంఇంచారు.

## యువైసీ ఫౌండేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్

యువైసీ ఫౌండేషన్ తొలి కార్యక్రమాన్ని స్థానిక ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ ద్వారా ప్రారంభించడం, ఫౌండేషన్‌లోని వృద్ధులకు భోజన సౌకర్యం కల్పించి చీరలను పంపిణీ చేయడం గొప్ప విషయమని, తొలి కార్యక్రమమే తనను ఎంతగానో ఆకట్టుకుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సంఘ సేవకురాలు ఆలియా సుల్తానా, సీనియర్ నేతలు రఘు నాయక్, మహ్మద్ ఇబ్రహీం, ఫౌండేషన్ సూచన సలహాదారులు, మహిళా న్యాయవాదులు సబియా సుల్తానా,యాస్మిన్‌లు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి మహిళలో అమ్మను చూడాలిఈ సృష్టిలో అమ్మను మించిన శక్తి మరొకటి లేదని, ఆ దైవానికి సమానమే అమ్మ అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రతి మహిళలో అమ్మను చూసుకోవాలని, ప్రతిరోజు అమ్మకు మనం కృతజ్ఞతలు చెప్పాల్సిందేనని అన్నారు. మచి కార్యక్రమాలు యువైసీ ఫౌండేషన్ ద్వారా చేపడితే ప్రభుత్వ సహకారంతో పాటు తన సహకారం కూడా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడుస్తూ పదిమందికి సేవ చేస్తే బాగుంటుందని సూచించారు. ఫౌండేషన్ అంటే ఫొటోలు దిగి పత్రికల్లో వార్తలు వ్రాసేవరకే ఉండకూడదని, అనునిత్యం మంచి సేవా కార్యక్రమాలు చేపడితేనే ఫౌండేషన్‌కు గుర్తింపు ఉంటుందన్నారు.

ఈ ప్రాంతంలో ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తుందని, అనాథ వృద్ధులను అక్కున చేర్చుకొని వారు చేస్తున్న సేవలు మర్చిపోలేనివని, ఫౌండేషన్ నిర్వాహకులు గీతా థామస్ చిత్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్‌లో మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని నూతనంగా ప్రారంభించిన యువైసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమాన్ని కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువైసీ ఫౌండేషన్ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మానన, ప్రధాన కార్యదర్శి షేక్ అక్రమ్ లాల, అధికార ప్రతినిధి షేక్ సోహెల్, జాయింట్ సెక్రెటరీ షోయబ్ మతానీ, కోశాధికారి అబ్దుల్ ముతలిబ్ జామి, కార్యవర్గ సభ్యులు సయ్యద్, సయీద్, అజ్మత్, మహ్మద్ అర్బాజ్, ఫిరోజ్, మహ్మద్ వాహబ్ సకీబి, ఫరీద్, కాంగ్రెస్ నాయకులు అగ్గనూరు బస్వం, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట చెరువులో మహిళ మృతదేహం

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్తశామీర్‌పేట పెద్ద చెరువులో ఓ మహిళ మృతదేహం లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట పెద్ద చెరువులో నీటినై ఓ మహిళ మృతదేహం తేలి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం నగరంలోని రసూల్‌పూర్‌కు చెందిన కాయితలపూరం సుశీల (60) గత ఐదేళ్ల నుంచి అనారోగ్యంతో ఉంటూ బాధపడుతున్నట్లు వివరించారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 8గంటల ప్రాంతంలో సుశీల పనికి వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు. అయితే ఆదివారం 11న ఉదయం 8గంటల సమయంలో శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ చెరువులో మృతిచెంది నీటిపై (మృతదేహం) తేలి ఉందని తెలిపారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు రాజలింగంకు సమాచారం అందించగా ఆయన వెంటనే శామీర్‌పేట పెద్ద చెరువుకు చేరుకుని నీటిపై తేలి ఉన్న తల్లి సుశీల మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని పోలీసులు బయటకు తీయటం జరిగింది. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజ్యాధికారి దిశగా కదం తొక్కుతున్న మహిళలు



కమిటీసభ్యులకు నియాకపత్రాలు అందజేస్తున్న బిసి నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే11 :** మండల పరిధిలోని కందివనం గ్రామంలో ఏర్పాటుచేసిన జాతీయ బీసీసేన మహిళా కమిటీల ఎన్నిక కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, జిల్లా నాయకుడు శ్రీనివాస్,తాలుకాకార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, బీసీసేన ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్, నియోజకవర్గమహిళానాయకురాలు స్రవంతి, సరస్వతిలు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి నియామక పత్రాలను అందించారు. కందివనం గ్రామ బీసీసేన మహిళా అధ్యక్షురాలిగా కావలి అనురాధ, ప్రధాన కార్యదర్శిగా జట్టిగారి యాదమ్మలతో పాటు మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మరో కమిటీ అధ్యక్షురాలిగా మల్కాపురం అండాలు,ప్రధానకార్యదర్శిగాకావలిఅనురాధనుఎన్నుకున్నట్లు బీసీసేన నాయకులు తెలిపారు.అనంతరం కమిటీని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, విద్య, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించి సమాజ ఉన్నతికి పాటుపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బిసిలు వెనకబాటుతనానికిగ్రామాలలోఅవగాహనరాహిత్యం వల్లనే అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. బిసిలురాజ్యాధికారం దిశగా ఆలోచించి అడుగులు వేయాలన్నారు. ఐక్యమత్యంతోనేఅందలం ఎక్కగల శక్తి బీసీలకు ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రైతు జితేందర్‌రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం

పభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి



దగ్ధమైన పంట పొలాన్ని పరిశీలిస్తున్న మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, మే 11, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ సర్క్యుట్‌తో దగ్ధమైన చెరుకు తోటను ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి పరిశీలించారు. పెద్దేముల్ మండలకేంద్రానికి చెందిన రైతు జితేందర్‌రెడ్డికి చెందిన మూడున్నర ఎకరాల చెరుకు తోట శనివారం సాయంత్రం విద్యుత్ షాక్ సర్క్యుట్‌కు గురై పూర్తిగా కాలిపోయిరూ. 2.50 లక్షల ఆర్థిక నష్టం వాటిల్లింది. విషయాన్ని తెలుసుకున్న పట్నం మహేందర్‌రెడ్డి ఆదివారం దగ్ధమైన చెరుకు తోటను స్థానిక నాయకులు డివైనర్సిములు తదితరులు కలిసి సందర్శించారు. స్థానిక తహసిల్దార్‌తో మాట్లాడి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని వెంటనే కలెక్టర్‌కు నివేదికఅందించాలని, తాను కలెక్టర్‌తో మాట్లాడుతానని అన్నారు. ట్రాన్స్‌కో డీఈఈ భానుప్రకాష్, ఏడి తదితరులతో మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. రైతు ప్రభుత్వంగా తాము రైతులకు అండగా ఉంటామని, రైతు జితేందర్‌రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు, ఆయన వెంట సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, ఆజంఖాన్, సిబ్లి, మారెపల్లి బలవంతురెడ్డి, బేకరి నర్సిములు, ముకుంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.ధాన్యం కోనుగోళ్ళను వేగవంతం చేయాలి : పట్నంరబి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. వికారాబాద్‌జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోల్లు జరుగుతున్నాయని, అయితే బషీరాబాద్ లాంటి మండలాలలో కొనుగోల్లు నత్తనడకన నడుస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నాయనిఅన్నారు. రైతుల నుంచి పిర్యాదులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు కొన్న ధాన్యాన్ని లిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. వర్షాలు పడే అవకాశమున్నతరుణంలో రైతులకు రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకునే భాధ్యత అధికారులపై ఉందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసింతులకు సహకరించాలని సూచించారు.



బిటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపి ఈటెల రాజేందర్

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి : ఎంపి ఈటల

**కంటోన్మెంట్, మే 11 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 8వ వార్డు లోని రీసాలబజార్‌లో కంటోన్మెంట్ బోర్డు నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న బిటీ రోడ్డు నిర్మాణం పనులను నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌లతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీలు, కాలనీల్లో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల వేణుగోపాల్‌రెడ్డి, నరి స్రింహ కన్నన్, బాల్‌రాజ్, బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, ప్రవీణ్, జైనపల్లి శ్రీకాంత్, ధనుంజయ చారి తదితరులు పాల్గొన్నారు.

### ఉర్సువేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి మహమూద్ అలీ

**కంటోన్మెంట్, మే 11 ప్రభాతవార్త:** కార్ఖానలోని ఈద్గావద్ద నిర్వ హించిన ఉర్సు వేడుకలకు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహమూద్ అలీ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదిత సాయన్న, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

### పంచముఖి ఆంజనేయస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కోలన్ నీలాగోపాల్‌రెడ్డి

**నిజాంపేట్, మే 11, ప్రభాతవార్త:** నిజాంపేట్ 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠ వేడుక శివాలయం శంకుస్థాపన వేడుకల్లో మాజీ మేయర్, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం మాజీ మేయర్ కుటుంబ సభ్యులు చిన్నారి సమ వైష్ణవి రెడ్డి భక్తి గీతాలపన భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సభ్యులు, స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, డివిజన్ ఆయా కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### భారత సైనికులకు అండగా ఉండాలి : రామక్రిష్ణ



ర్యాలీ నిర్వహిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు రామక్రిష్ణ

**కంటోన్మెంట్, మే 11 ప్రభాతవార్త:** దేశ రక్షణ, సమగ్రత కోసం పోరా డుతున్న భారత సైనికులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కంటో న్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం 5వ వార్డులోని గాంధీనగర్‌లో భారత సైనికులకు అండగా ఉండాలని నిర్వహిం చిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డుకు బిజెపి అధ్యక్షులు సంతోష్, నాయకులు విజయ్ యాదవ్, బిక్షపతి, శంకర్, శివకుమార్, వీరేశ్, బాబు, పరశరామ్ తదితరులు పాల్గొన్నారు.

### 'ఆర్‌వైవి'కి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

**చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధి దారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించడాన్ని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ తీవ్రంగా ఖండించారు. సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీ ఇబీసీ లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5 లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించింది. ప్రభుత్వ నిర్ణయతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత, నిరుపేదలు, దళితులు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు స్వీకారణ పూర్తి అయిన తరువాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టికొట్టడమే అవుతుంది విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం పేరుతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి నిరుపేద దళితునికి 12 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ రూపేనా ఇస్తామని అన్నారు ఇప్పటివరకు ఊసే లేదని, 1లక్ష నుండి 4లక్షల నిబంధనతో పేదల బతుకుల్లో ఇలాంటి మార్పు రాదని అన్నారు. కనీసం 10 లక్షలు వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధన ఎవ్వరి ప్రయోజనలకోసం. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదనీ అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభు త్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

### అమ్మ అంటేనే త్యాగానికి అంతులేని ప్రేమకు మరోపేరు

**తమ పిల్లలకు కిడ్నీలు దానం చేసిన తల్లులకు ఏఐఎన్‌యూలో ఘన సత్కారం**

హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త: అమ్మ అంటేనే త్యాగానికి అంతులేని ప్రేమకు మరోపేరు అలా త్యాగం చేసి తమ కిడ్నీలను సైతం వారి పిల్లలకు దానం చేసిన కొంత మంది తల్లులను ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఎఐఎన్‌యూ) ఘనంగా సత్కరించింది. ఆదివారం ప్రపంచ మాతృదినోత్సవం సందర్భంగా ఈ సంస్థ ప్రాంగణంలో ప్రత్యేకంగా సత్కరించింది. అమ్మ ఇచ్చిన రెండో జీవితం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒకసారి కాకుండా, రెండోవసారి పిల్లలకు జన్మనిచ్చిన తల్లులను గౌరవించారు. తమ పిల్లల జీవితాలను కాపాడుకునేందుకు తమ కిడ్నీలను దానం చేసిన తల్లుల గాధలను ఆసుపత్రి అందరికి తెలియజేసింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, రోగులు, కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐఎన్‌యూ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున్ మాట్లాడుతూ ఆవయవదానం అనేది ఒక వ్యక్తి వేరే వారికి చేయగలిగిన అతి గొప్పదానమన్నారు. ముఖ్యంగా తల్లి నుంచి పిల్లలకు వచ్చినప్పుడు ఎక్కువ కాలం పనిచేస్తాయని, రోగులు త్వరగా కోలుకుని తమ పనులు చేసుకోగలుగుతారన్నారు. సినీయర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మాతృదినోత్సవం నాడు ప్రపంచ వ్యాప్తంగా పిల్లలు తల్లులను గౌరవించుకుంటూ చిన్ననాటి మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారని చెప్పారు. ఈ అవకాశం పిల్లలు, తల్లులకే దక్కుతుందన్నారు. నెఫ్రాలజిస్ట్, నెఫ్రాలజి విభాగాధిపతి డాక్టర్ పి.ఎస్.వలి మాట్లాడుతూ తల్లుల త్యాగాలు, ప్రేమానుబంధాలు మరువలేనివని, ఎన్ని డబ్బులు ఇచ్చిన లభించనది మాతృమూర్తి ప్రేమ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీకాంత్, సుజీత్‌రెడ్డి, క్రాంతికుమార్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## జాతీయతాభావాన్ని రేకెత్తించిన వందేజననీ భారతి



సన్మానగ్రహీతలతో కొండలరావు, లక్ష్మీనారాయణ, నరేందర్‌గౌడ్, సరోజ్‌బాల, అశోక్‌పవార్, రవిచంద్ర

**రవీంద్రభారతి, మే 11 ప్రభాతవార్త :** వందే జనని భారతి శీర్షికతో సంగీత నృత్య నీరాజనం కావించి జాతీయతాభావాన్ని రేకెత్తించడం ఎంతో అభినందనీయమని సాంస్కృతికబంధ సారిపల్లి కొండలరావు అన్నారు. సర్వ కళాకారుల సంక్షేమ వేదిక రాష్ట్రంలో ఎంతో ప్రతిభ ఉండి గుర్తింపుకు నోచుకోని కళాకారులను వెలుగులోకి తీసుకొచ్చి ప్రోత్సహించాలన్న సదుద్దేశం అభినందనీయమని సంస్థ కార్యవర్గాన్ని కొనియాడారు. ప్రస్తుతం నెల కొన్న పరిస్థితుల్లో జాతీయతాభావాన్ని సంగీత నృత్యనీరాజనంతో పెంపొందిచడం ఎంతో సము చితం... హర్షణీయమన్న లంకా లక్ష్మీనారాయణ ఉభయ తెలుగురాష్ట్రాల్లోని ఎన్నో కళాసంస్థలు, కళాకారులకు అండదండగా నిలుస్తున్న పూర్వ తెలంగాణ రాష్ట్ర సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ఒక హిమాల యం.. అక్షరాల మహిమాలయం.. లక్షల మెదళ్ల మొదలల్లో ఆలోచనా అంకురాలను ప్రసరింపజేసే ప్రజ్ఞాలయం అని, ఆయన ఈ నిర్వాహక సంస్థకు గౌరవాధ్యక్షుడుగా ఉండడం అదృష్టమన్నారు. సర్వ కళాకారుల సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో లంక లక్ష్మీనారాయణ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సారిపల్లి కొండలరావు విశిష్ట అతిథులు మల్లికార్జునరావు, సరోజబాల, డా. బింగి నరేందర్‌గౌడ్, పి.ఎస్.భూషణ్‌రావు, సంస్థ అధ్యక్షుడు అశోక్‌పవార్,కార్యదర్శి జి.కె.రవిచంద్ర, కోశాధికారి జి.దామోదర్ తదితర సంస్థ కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రముఖ నృత్యకళాకారుడు ఆది మూలం యాదగిరి, కథక్ నృత్యకళాకారుడు గం ధం ప్రకాష్, భరతనాట్య కళాకారిణి విజయదుర్గ లను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రముఖ సాంకేతిక కళాకారులు అనూప్‌దాస్, అనిల్ నందూరి, నాగినిలను సన్మానించి ఆర్థిక సహాయం అందజేసి ఎంతగానో అభినందించారు. చివరిగా ఈనాటి సంగీత నృత్యనీరాజనంకావించిన చిన్నారి కళాకారులకు జ్ఞాపికలు అందజేసి శుభాశీస్సు లంద జేశారు. ఎంతోమంది చిన్నారి కళాకారులు సంగీత నృత్యనీరాజనంలో దేశభక్తిని రేకెత్తించే గీతాలు, జానపద, కూచిపూడి, భరతనాట్య నృత్యాలతో పాటు దేశంలోని 29 రాష్ట్రాల సంప్రదాయ, సాంస్కృతిక, కళావైభవాలు, ప్రాముఖ్యతను చాటిచెబుతూ బృందగీతంతో సభికులను ఎంతగానో ఆకట్టుకొని ఉత్తేజపరిచారు.



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### ఘనంగా మాతృ దినోత్సవం

**అల్వాల్, మే 11 ప్రభాతవార్త:** మాతృ మూర్తులను ఎల్ల వేళలా గౌరవ మర్యాదలుతో ఆదరించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మాతృమూర్తులు దినోత్సవాన్ని పురస్కరించుకుని మచ్చబొల్లారం హనుమాన్‌టెక్డీలోని శ్రీశంకర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే విచ్చేశారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధ మహిళ లకు మర్రి రాజశేఖర్ రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, శోభన్ బాబు, డాక్టర్ శ్రీనివాస్, జనార్ధన్, ప్రవీణ్, బాలకృష్ణ, స్వరూప, రాణి, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో...**



మాతృ దినోత్సవ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న మహిళలు

**కెపిహెచ్‌బి కాలనీ, మే 11, ప్రభాతవార్త :** ప్రపంచ మాతృ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట సగర మహిళా సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం షిరిడి హిల్స్ కార్యాలయంలో మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సగర మహిళా సంఘం సభ్యులు పెద్దఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం, సగర యువజన సంఘం, సగర మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బొల్లారం జనప్రియ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన

**కంటోన్మెంట్, మే 11 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 8వ వార్డు బొల్లారం జనప్రియ కాలనీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు నరి స్రింహ కన్నన్,బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం...**

**కంటోన్మెంట్, మే 11 ప్రభాతవార్త:** కంటోనె మ్మెంట్ 4వ వార్డు లక్ష్మి నగర్‌లో రూ.27 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌లు కలిసి పనులను ప్రారంభించారు.

### సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**సైఫాబాద్, మే 11 ప్రభాతవార్త:** దేశంలో కోట్లాది మంది కార్మికుల జీవితాలకు అడ్డంగాఉన్న 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పలువురు కార్మిక నేతలు కార్మికులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఈ సార్వత్రిక సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్లను భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) గౌరవ అధ్యక్షుడు మొట్టె నర్సింహ్మా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్, పల్లా దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం కార్మికుల పొట్టలు కొట్టె విధంగా, వారి శ్రమ శక్తిని కార్పోరేట్ సంస్థలు, యాజమాన్యాలు దోచుకునేలా 4 కోడ్‌లను తీసుకువచ్చిందని ఆరోపించారు. 100 సంవత్సరాల పాటు కార్మికులు అనేక పోరాటాలు చేసి 29 కార్మిక చట్టాలను సాధించుకుంటే ఆ చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లను అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు కేంద్రం పాల్పడుతున్నదని వారు ధ్వజమెత్తారు. 20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు.



తలసానిని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**శ్రీదేవీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు**

### ప్రజలపై ఉండాలి : ఎమ్మెల్యే తలసాని

**బేగంపేట మే 11,ప్రభాతవార్త :** శ్రీదేవీ పోచమ్మ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని సోమసుందరం వీధిలో శ్రీదేవీ పోచమ్మ అమ్మ వారి ఆలయంలో జరిగిన 74వ ఘటాభిషేక మహోత్సవంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్ రాంగోపాల్‌పేట మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్‌లతో కల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, కోటగిరి రఘురామ్‌చందర్, కోపూరి వెంకటేష్, శ్రీనివాసరావు, శివనారాయణ, డివిజన్ నాయకులు కిషోర్,ఆంజనేయులు, గౌరీ శంకర్, అరుణ్‌భట్, నరేష్, చందు, సతీష్, మధు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

### సైకాలజిస్టులకు కౌన్సిల్ ఏర్పాటుకు కృషి: డా. త్రిపురాన

**సైఫాబాద్, మే 11 ప్రభాతవార్త:** ప్రస్తుతం సమాజంలో మానసిక ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యత గల అంశంగా మారిందని జాతీయ మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డా.త్రిపురాన వెంకటరత్నం చెప్పారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బిర్లా సెంటర్‌లోని భాస్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో విద్యా, ఉద్యోగ రంగాలలో ఎదురవుతున్న వత్తిడీలు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని, ఈ తరుణంలో సైకాలజిస్టుల సేవలు అత్యవసర మని, వారి సేవలను గుర్తించాల్సి న అవసరం ప్రభుత్వాలపైన ఉందన్నారు. సైకాజిస్టుల కోసం ప్రత్యేకంగా ఒక కౌన్సిల్ ఏర్పాటైతే వారి సేవలకు గుర్తింపు, భద్రత లభిస్తుందన్నారు. ఈ సభలో బెస్సీట యూనివర్సిటి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగజ్యోతి, అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్, టివి నటి నైనిషరాయ్, డా.షణ్ముఖి, నాయకులు డా.శ్రీపూజ, ఎ.సుధాకర్, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి సైకాలజిస్టులకు అవార్డులను ప్రదానం చేశారు.

### ఘనంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు

**అడ్డగుట్ట, మే 11 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని ఆర్.పి.రోడ్డు, నాలా బజార్ బండి మెట్టులో ప్రసిద్ధిగాంచిన నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం కళ్యాణ మహోత్సవం,స్వామి వారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కంటో న్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కాంగ్రెస్ నాయకురాలు చి ద్రబోయిన వైష్ణవిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఆపరేషన్ సిందూర్‌తో మన సైనిక సత్తా ప్రపంచానికి తెలిసింది

**చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త:** ఆపరేషన్ సిందూర్‌తో మన సైనిక సత్తా ప్రపంచానికి తెలిసిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గానుగపాటి సూర్యనారాయణ శర్మ అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలను వంద శాతం గురితప్పకుండా పేల్చివేయటం భారత సైన్యానికే సాధ్యమైందన్నారు. దాడులకు ఎంచుకున్న లక్ష్యాన్ని విమానాలను గాని, సైనికులను గాని నష్టపోకుండా నూటికి నూరు శాతం సాధించటం ద్వారా సైన్యం తన సత్తాను నిరూపించుకుందని చెప్పారు. తక్కువ సమయంలో మనం అనుకున్నది సాధించినట్లు తెలిపారు. రఫేల్, తేజస్ యుద్ధ విమానాలపై అవగాహన ఉందని, . శ్రీనగర్, అవంతీపొరా, పఠాన్కోట్, అమృత్సర్, ఆదంపూర్, అంబాలా, బఠిండా తదితర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారని, భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు, తాజాగా కాల్పుల విరమణకు అవగాహన కుదరటంపై, మనపై పాకిస్తాన్ అసత్యాలు ప్రచారం చేసిందన్నారు. పాకిస్తాన్‌కు దేశానికి పోరాడే సత్తా లేదని, తన బలహీనత బయటపడకుండా ఉండాలంటే త్వరగా ఒక పరిష్కారం కావాలన్నారు. . ఉద్రిక్తత ఎంత ఎక్కువ కాలం కొనసాగితే ఆ దేశానికి అంత ఎక్కువ నష్టం అని, . అందుకే కాల్పుల విరమణకు పాకిస్తాన్ తొందరపడిందని, ఆ దేశానికి గట్టి గుణపాఠం చెప్పటమే మన ప్రధానోద్దేశం. దాన్ని సాధించామని, కాబట్టి ఇంకా సాగదీయాల్సి న అవసరం లేదు. అందుకే ఒప్పందం కుదిరే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా భారత ఆర్మీకి పూర్తి అధికారాలు ఇవ్వడం జరిగిందని, పాక్ ఒక్క బుల్లెట్ ప్రయోగిస్తే మనవైపు నుంచి గుండ్ల వర్షం కురిపించండని స్పష్టంగా ఆదేశాలివ్వడం జరిగిందన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**సికింద్రాబాద్, మే 11 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 20 రోగులకు దాదాపు రూ.7 లక్షల విలువజేసే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను, ఏడుగురు రోగులకు రూ.9.90 లక్షల విలువజేసె లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్‌ఓసీ) పత్రాలను చెక్కులను సితాఫలమండీలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ ఆదివారం అందించారు. కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మీ, శైలజ, సునీత, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారాసిగుడాకు చెందిన గట్టు లక్ష్మీకి రూ.రెండు లక్షలు, అబెదా బేగంకు రూ.లక్ష, చిలకలగుడాకు చెందిన గఫార్‌కు రూ.1.50 లక్షలు, అబ్దుల్ షోయెబ్‌కు రూ.లక్ష, పార్సిగుట్ట కుచెందిన వనమాల వాణికి రూ.1.50 లక్షలు, శాంతీనగర్‌కు చెందిన మజర్ ఫాతిమాకు రూ.రెండు లక్షలు, ఆజాద్ చంద్ర శేఖర్‌నగర్‌కు చెందిన బెజ్జల సురేష్‌కు రూ.90 వేల విలువ చేసే ఎల్.ఓ.సీ. పత్రాలను ఈ సందర్భంగా అందించారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగులు చికిత్స పొందేందుకు వీలుగా ఈ పత్రాలను అందించామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

### కమల్ చరణ్‌రెడ్డికి 51వ ర్యాంక్

**నిజాంపేట్, మే 11, ప్రభాతవార్త :** జెఎన్‌టియు ఈఏపిసెఈటీ ఫలితాల్లో బాచుపల్లికి చెందిన మూలే కమల్ చరణ్‌రెడ్డి 51వ ర్యాంక్ సాధించారు. గతంలో జేఈఈ మెయిన్ ఫలితాల్లోనూ 99.92 స్కోరుతో ఓపెన్ కేటగిరీ లో ఆలిండియా స్థాయిలో 1,199వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు కల్పన, పవన్ కుమార్‌రెడ్డిని ప్రగతి కళాశాల ఛైర్మన్ దయాకర్ రెడ్డి, డైరెక్టర్ మల్లిఖార్జున రెడ్డిలు అభినందించారు.

### త్రివిధ దళాలకు బిజెపి నేతల సంఘీభావం

**అడ్డగుట్ట, మే 11 ప్రభాతవార్త:** భారత త్రివిధ దళాలకు శక్తి, మనోధైర్యం ఇవ్వాలని భగవంతున్ని వేడుకున్నట్లు అడ్డగుట్ట డివిజన్ బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య తెలిపారు. భారత త్రివిధ దళాలకు సంఘీ భావం తెలుపుతూ ఆదివారం తుకారాంగేట్‌లోని పహాడి హన్‌మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మహేష్, బిజెపి నాయకులు వీరేశం, కళావతి, రాజారామ్, శివలింగం, ఉదయ్ యాదవ్,శేఖర్, శివాజీ, హంసరాజు తదితరులు పాల్గొన్నారు.

### సెంట్రింగ్ కాంట్రాక్టర్లు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి : ఎమ్మెల్యే

**అడ్డగుట్ట, మే 11 ప్రభాతవార్త:** సెంట్రింగ్ కాంట్రాక్టర్లు పారిశ్రామిక వేత్త లుగా ఎదగాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఆదివారం అడ్డ గుట్టలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీరేణుక ఎల్లమ్మ సెంట్రింగ్ కాంట్రా క్టర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని కార్పొరేటర్ లింగాని ప్రసన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ గృహ నిర్మాణ సెంట్రింగ్ కాంట్రాక్టర్లు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. కార్య క్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశ్, చైర్మన్ ఎర్రని రాము, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ప్రతినిధులు రాజు, ప్రభాకర్, బిఆర్‌ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, పెండెం మనోహర్, వై.సత్తయ్య గౌడ్, వడ్డెర ఎల్లయ్య, మహ్మద్, శ్యామ్‌సన్, రామప్ప, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

### సైనికుల విజయాన్ని కాంక్షిస్తూ బిజెపి నేతల పూజలు

**బేగంపేట మే 11.ప్రభాతవార్త :**

సరిహద్దులలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థి తుల నేపథ్యంలో భారత సైనికుల విజయాన్ని కాంక్షిస్తూ రాంగోపాల్‌పేట బీజేపీ నేతలు ఆదివారం వివిధ ఆల యాలలో పూజలు నిర్వహించారు.శ్రీనరసింహస్వామి ఆలయం, శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయాలలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత మాత పేరుమీద అర్చన నిర్వహించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత సైని కులు పాకిస్థాన్‌పై విజయం సాధించాలని కోరుకున్నారు. ఈ సమయంలో అమ్మవారు, స్వామివారు సైనికులకు శక్తి ప్రసాదించాలని, వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని కోరుకున్నారు. పూజా కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్య క్షులు చీరె సత్య నారాయణ (శ్రీకాంత్), బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సందీప్‌వర్మ, మాజీ అధ్య క్షుడు ఆకుల ప్రతాప్, దయానంద్, గోపికిషన్, శ్రీధర్ శ్రీనివాస్‌యాదవ్, ధనరాజ్, ప్రవీణ్, రఘు మహిళా నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**శ్రీకట్టమైసమ్మ అమ్మ వారి ఆలయంలో...**

**బేగంపేట మే 11,ప్రభాతవార్త :** భారత సైనికులకు విజయం అందించా లని, వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలని కోరుతూ బేగంపేట డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు నెమలి ఆనంద్, మర్రి పురురవారెడ్డి ఆధ్వర్యం లో ఆదివారం బేగంపేట శ్రీకట్టమైసమ్మ అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం వారు ప్లకార్డులు ధరించి భారత సైనికులకు మద్దతుగా నినాదాలు చేసారు.

### శ్రీ వెంకటేశ్వరా మహిళా మండలి 60వ వార్షికోత్సవం

**అల్వాల్, మే 11 ప్రభాతవార్త:** అల్వాల్ శ్రీ వెంకటేశ్వరా మహిళా మండలి 60 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. దేవుని అల్వాల్ నవ కళా కేంద్రంలో జరిగిన ఉత్సవానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్య అతిధులుగా డాక్టర్ వంశీ రామరాజు, రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయవాది మాల్యాద్రిలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన ద్వారా వార్షికోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణలో మహిళా మండలి విశేషమైన సేవలు అందించిందని అతిధులు కొనియా డారు. స్వయం ఉపాధి అవకాశాలకు సంబంధించి వేలాది మందికి శిక్షణ ఇచ్చారన్నారు. ఆరు దశాబ్దాల సేవలు ఒక ఎత్తు కాగా కరోనా కాలంలో నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు విజయ లక్ష్మీ, కామేశ్వరిలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శకుంతలానాయుడు, రమాదేవి, సరోజ, కుసుమాగాంధీ, ప్రసన్న లక్ష్మీ, జయంతి తదితరులు పాల్గొన్నారు.

### త్యాగరాయ గానసభలో మాతృ దినోత్సవం

**చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త:** అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక నిర్వహణలో ప్రపంచ మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గానసభ సౌజన్యంతో మాతృమూర్తులకు సత్కారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాన సభ అధ్యక్షుడు కళాజనార్ధనమూర్తి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో తల్లి తరువాతే తండ్రి గురువు అని నేర్పిందన్నారు. తల్లి కనిపించే దైవం అని చెప్పారు. హక్కులు వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వికలాంగులైన పిల్లలను సైతం కంటికి రెప్పలా కాపాడుతూ పెంచే ఓర్పు తల్లికే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా మాతృమూర్తు లకు నూతన చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామచందర్, జంగిల్ శ్రీనివాస్, పవన్,ఉమ, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయస్వామి దేవాలయంలో బిజెపి పూజలు

**చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త:** దేశ రక్షణ,సమగ్రత కోసం పాకిస్థాన్‌తో ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తున్న భారత సైనికులకు అండగా నిలబ డటం మనందరి బాధ్యత అని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ లోని చిక్కడపల్లి వివేక్ నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో భారత త్రివిధ దళాలకు మద్దతుగా సరిహద్దుల వద్ద పోరాడుతున్న సైనికుల విజయం, క్షేమం కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

### కెపిహెచ్‌బి కాలనీ రైతు బజార్ వద్ద మందుబాబుల ఆగడాలు...

**అర్ధరాత్రి వరకు తాగి తందనాలు... పట్టించుకోని పోలీసులు...**

**కెపిహెచ్‌బి కాలనీ, మే 11, ప్రభాతవార్త :** కెపిహెచ్‌బి కాలనీలోని రైతు బజార్ వద్ద తాగుబోతుల ఆగడాలు రోజురోజుకు శృతిమించిపోతున్నాయి. రాత్రి పది గంటల నుంచి మొదలుకొని అర్ధరాత్రి వరకు యువకులు రైతు బజార్ సమీపంలోని ఎమ్మార్వో కార్యాలయం పరిసర ప్రాంతాలలో మద్యం సేవిస్తూ రాకపోకలు సాగించే వారిని వేధింపుల గురి చేస్తున్నారు. ప్రధానంగా ఈ దారి వెంట వెళ్లాలంటే యువతులు, మహిళలు భయపడాల్సి న పరిస్థితి నెలకొంది. స్థానిక పోలీసులు రాత్రిపూట ఇక్కడి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి పెట్రోలింగ్ చేయకపోవడంతో పోకిరిల ఆగడాలు శృతి మించిపోతున్నాయి. ఇక్కడి సమీప ప్రాంతాల్లో హాస్టల్లో ఉండడంతో రాత్రి వేళల్లో యువకులతో పాటు యువతులు సైతం ఒకచోట చేరి మద్యం సేవిస్తూ, బాతకాని చేస్తూ గలాటా సృష్టిస్తున్నారు. స్థానికులకు ఇలాంటి చేష్టల కారణంగా ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రశ్నిస్తే వారిపై దాడికి దిగుతున్న సంఘటనలు లేకపోలేదు. రెండు రోజుల క్రితం రాత్రి 12 గంటల ప్రాంతంలో రైతు బజార్ రోడ్డు వెంట వెళుతున్న ఓ జంటను అడ్డగించి కొందరు యువకులు వారిపై అసభ్యంగా ప్రవర్తించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అర్ధరాత్రి పూట యువకులు ఇళ్ల మధ్య ద్విచక్ర వాహనాలను, కార్లను పార్కింగ్ చేస్తూ రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు కలిగిస్తున్నారు. ప్రతిరోజు మద్యం సేవిస్తూ సీసాలను రోడ్డుపై పడేస్తూ నానయాగి చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. హాస్టల్స్ ఎక్కువగా ఉన్న ఇక్కడి పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయాలలో పోలీసు గస్తీ ముమ్మరం చేసి తాగుబోతులతో పాటు పోకిరిల ఆగడాలను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు అభివృద్ధికి సహకరిస్తా

**రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్**



అనీల్‌కుమార్‌యాదవ్‌ను సత్కరిస్తున్న పివి.నిరంజన్‌రెడ్డి తదితరులు

**చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు అభివృద్ధికి సహాయ సహ కారాలను అందిస్తానని రాజ్యసభ సభ్యుడు ఎం. అనీల్‌కుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా పార్కు గురించి వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పివి.నిరంజన్ రెడ్డి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన ఎంపి నిధుల నుంచి ఉపయోగించి పార్కు అభివృద్ధికి అండగా నిలుస్తానన్నారు. పార్కులో షటిల్ కోర్టు పునరుద్ధరణ, పిల్లల ఆట పరికరాల ఏర్పాటు చేయడంతో పాటు ఇతర అభివృద్ధి కార్య క్రమాల నిర్వహణకు కృషి చేస్తానన్నారు. సుంద రయ్య పార్క్ మౌలిక సదుపాయాల అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటానన్నారు. పార్కు అభివృద్ధికి నిధుల కేటాయించే విషయంలో సానుకూలంగా స్పందిం చిన ఎంపి అనీల్‌కుమార్‌యాదవ్‌కు క్లబ్ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి, కోశాధికారి దశరథ, ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు నాగభూషణం, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ఏపీపీ ఎస్.మురళీ కృష్ణ, క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎస్.రమేష్ రెడ్డి, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.వివేక్, గవర్నర్ కార్యదర్శి శైలజా మోహన్, కాంగ్రెస్ నాయకులు కాసాని ఆనంద్, అంజియాదవ్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



బిసికాలనీ హనూమన్ దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**ఆమనగల్లు, మే, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని గంగభవాని కాలనీ (బిసికాలనీ) శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ దశమి వార్షికోత్సవ వేడుకలువైభవంగాజరిగాయి. వార్షికోత్సవ పూజల నేపథ్యంలో ఆలయంలో పలుప్రత్యేకఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేకపూజలు,అభిషేకాలు,హోమాలునిర్వహించారు. అభయాంజనేయస్వామి దేవాలయకమిటి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు భక్తులుపెద్దసంఖ్యలోతరలివచ్చివార్షికోత్సవ ప్రత్యేకకార్యక్రమాలను తిలకించారు. దీంతోఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.దశమి వార్షికోత్సవం సంధర్భంగాఆలయాన్ని పుష్పాలతో అలంకరించి శోభాయమానంగాసర్వాంగసుందరంగాతీర్చిదిద్దారు.ఆదివారం తెల్లవార ుజామున సుప్రభాతంతోవార్షికోత్సవవేడుకలను ప్రారంభించి ధ్వజారోహణం, అభిషేకం,స్వామివారి అలంకరణము, హోమం,పూర్ణాహుతి, భజన వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలకు హాజరైన భక్తులకు అన్నప్రసాదంఅందించారు.ఆలయఅభివృద్ధికమిటిఅధ్యక్షులుఎంగలి బాలకృష్ణ, కార్యదర్శి సత్య నారాయణ, ఉపాధ్యక్షులుసత్తయ్య, కోశాధికారి సాయికుమార్, కార్యవర్గ సభ్యులు పరమేశ్, మన్న మురళీధర్, దోర్నాల ఈశ్వరయ్య,సుధాకర్, లింగం,ఎంగలి యాదగిరి,లింగప్ప,అశోక్ ఉన్నారు.

## ప్రతిభచాటిన విద్యార్థులకు సన్మానం



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న కాలనీవాసులు

**ఆమనగల్లు,మే,ప్రభాతవార్త:**ఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలలో ప్రతిభచాటిన విద్యార్థులకు ఆదివారం ఘన సన్మానం లభించింది. పట్టణంలోని గంగా భవాని కాలనీ(బిసి కాలనీ)కి చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో మాధవి 994, అకాష్ 944, కిషోర్ 934తోపాటు పదవతరగతి పరీక్షలో జి. వైష్ణవి567, ధృవాంశ 538 మార్కులుసాధించారు.వీరితోపాటురాణించిన మరికొంతమంది విద్యార్థులను ఎంపిక చేసి శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటి అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ మాట్లాడుతూ బిసి కాలనీకి చెందిన విద్యార్థులు అద్భుతంగా రాణించడం ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఎంచుకుని ఆ కలలను సాకారం చేసుకునే దిశగా క్రమశిక్షణ, అంకితభావంతో ప్రయత్నించాలని సూచించారు.కార్యక్రమంలో దోర్నాల ఈశ్వరయ్య, మన్న సత్యనారాయణ, సుధాకర్, పరమేశ్, సాయికుమార్, లింగం, మన్న మురళీధర్, లింగం, ఎంగలి యాదగిరి, కరంటు అశోక్, లింగప్ప, పాలాది భాస్కర్, ఆకుల కిరణ్, ఆకుల వినోద్, జంగయ్య, మన్న వంశీ, గంజి గణేశ్, కుమార్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

**నందిగామమే11ప్రభాతవార్త:**నందిగామమండలం సిడితాండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తాటిగడ్డ తండా కు చెందిన జటావత్ రాందాస్ కుమారుడు నరేష్‌నాయక్ వివాహం ఏవి కన్వెన్షన్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పలువురు కాంగ్రెస్ ప్రముఖులు హాజరై నూతన వధూవరులు నరేష్ నాయక్ నందిని దంపతులనుఆశీర్వదించారు.ఈవేడుకల్లోమాజీఎంపీపీ ఏంశివ శంకర్‌గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,సిడి తండా మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, జటావత్‌లక్ష్మణ్‌నాయక్,సోమ్లానాయక్,గంగిశెట్టి శ్రీశైలం, తదితరులున్నారు.

## క్రీడల్లో గెలుపు,ఓటములు సహజం : ఎమ్మెల్యే

**పరిగి,మే 11, ప్రభాతవార్త** : క్రీడల్లో గెలుపు.ఓటమీలు సహజమని ఎమ్మెల్యే,వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు.పరిగి పట్టణంలో గత నెలరోజులుగా నిర్వహిస్తున్న పరిగి ప్రీమియర్‌లీగ్ (పిపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయనపాల్గొని ప్రసంగించారు.పరిగిలో ఇంతపెద్ద టోర్నమెంట్‌ను నిర్వహించడం సంతోషదాయకమన్నారు.నెలరోజులుగా క్రికెట్‌టోర్నమెంట్‌ను నిర్వహించిన ఆర్గనైజర్లను అభినందించారు.గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు స్టేడియంలో వికింగ్ ట్రాక్,ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేయడంజరిగిందని భవిస్యత్తులో స్టేడియం అభివృద్ధికి కృషిచేస్తాన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ జట్లకు చెందిన క్రీడాకారులుపాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలు

**పూడూరు,మే11, ప్రభాతవార్త:** పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్లలో వెలసినశ్రీతిరుమలనాథస్వామి(యోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి.ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో పాల్గొని భాజాభజంత్రీల మధ్య శ్రీస్వామివారిని ఊరేగింపుగా మందిరం వద్దకు తీసుకువెళ్లి ఉదయం 11గంటలకు అఖండ దీపారాధన,ధ్వజారోహణము కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వివిధ గ్రామాల భజన మండలీలు పాల్గొనిశ్రీరాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలను ఆలాపించారు.దీంతో గ్రామం అంతా శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామియేనమ: నామ స్మరణతో మార్మోగింది.సోమవారం సాయంత్రము6గంటలకు శ్రీతిరుమలనాథస్వామివారి కళ్యాణం,అనంతరం అన్నదానం,రాత్రి 10గంటలకు రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## పోతుగల్ గ్రామ అధ్యక్షుడిగా అజీమ్..



**షాబాద్, మే 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పోతుగల్ గ్రామ అధ్యక్షుడిగా సయ్యద్ అజీమ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయనకు గ్రామ కమిటీ అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తున్నట్టు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు, నాయకులు జాకీర్ షెరీఫ్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు వస్తాయన్నారు.

# అమ్మ రుణం కోటి జన్మలెత్తిన తీర్చలేనిది

**మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**
**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**
**మాజీ చైర్మన్ రజిని సాయిచంద్**



**కడ్తాల్,మే11,ప్రభాతవార్త:** ప్రపంచంలో అమ్మలేని ఊరు గ్రామం దేశం లేదని సృష్టికి మూలమే తల్లి అని మాజీ ఐపీఎస్ అధికారి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్ అన్నారు. ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ అధ్యక్షతన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడ్తాల్ పట్టణంలోని స్థానిక అంగన్వాడీసబ్‌సెంటర్లో మండలంలోనిగర్భిణీ మహిళలకు న్యూట్రీషియన్, మెడికల్ కిట్లను తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాతో కలిసి వారు పంపిణీ చేశారు. అనంతరంజరిగినసమావేశంలో వారు మాట్లాడుతూ అమ్మతనం మాటల్లో వర్ణించలేనిది.. అక్షరాల్లో రాయలేనిది అమ్మ ప్రేమ అమ్మ"ఈ సృష్టిలో తియ్యని పదం.. వెలకట్టలేని అమ్మ ప్రేమ.. అపూర్వమైన బంధం అమ్మ ఈ జన్మలో మనం చూసే ఆస్వాదించే ప్రతి సమయం ప్రతీ క్షణం మన మాతృమూర్తి అమ్మ చూపేఅనురాగం మరెవ్వరు చూపలేరనీ వారన్నారు. అమ్మ చూపే ఆప్యాయతలో ఇంకెవ్వరు సాటిరారు. నా జీవన ప్రయాణంలో అనునిత్యం నన్ను దీవిస్తూ,నన్ను ప్రేమించే నాఅమ్మ అని వర్ణించారు. ప్రస్తుత తరుణంలో యువత చెడు అలవాట్లకు బానిసై అమ్మతనాన్నిమరచి కొంతపుంతలు తొక్కుతున్నారని అలాంటి వారిని ఆ దైవమే రక్షించాలని అన్నారు. భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని మాతృమూర్తి గొప్పతనాన్ని ఆనాడే సమాజానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 240 గర్భిని మహిళలకు మెడికల్ కిట్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సతీమణి మంజుల, కుమారుడు కోడలు అనిల్‌భావన, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ జడ్పిటిసి ఉజురుపు లదశరథ్ నాయక్, విజితారెడ్డి, చంద్రమోళి, లచ్చి రామ్‌నాయక్, నరసింహ, సాయిలు, లక్ష్మీ నరసింహ రెడ్డి, తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతయ్య తల కొండపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, గంప శ్రీనివాస్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ నాయకులుశంకర్, కొమ్ము శ్రీనివాస్ యాదవ్, గోపాల్ నాయక్, సిద్ధిగారి సురేష్, కొప్పు శ్రీకాంత్, ఒగ్గు మహేష్, కంబాలపల్లి శ్రీకాంత్, గణేష్, పోతుగళ్ల మహేష్, రంగయ్య, రమేష్,సాయిలు, లాల్కోట జంగయ్య, రామకృష్ణ, యాదయ్య, రమేష్, మహేష్, లాయక్ అలీ, రవి పాల్గొన్నారు

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవము



**తలకొండపల్లి,మే11,ప్రభాతవార్త** : తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో వేదాద్రి గుట్టపై శ్రీ లక్ష్మీమీనరసింహస్వామి జయంతి సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవాన్ని వేద మంత్రోచారాల మధ్య బ్రాహ్మణు తములు అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణాన్ని నరసింహ శర్మ. శ్రీనివాసమూర్తి. మురళీ శర్మ. నిర్వహించారు. ఉదయమే స్వామి వారి అభిషేకము.తులసిఅర్చన భక్తులచే నిర్వహించారు ఈ సందర్భంగా స్వావి ువారికి దేశ భద్రత కోసం ఒక్కొక్క తులసి ఒక ఆయుధముగా మన సైన్యానికి ఉపయోగపడునని మనదేశానికి కావలసిన బలం సమకూర్చాలని నరసింహ స్వామినివేడుకున్నారు. వేదాద్రిగుట్ట అంతయు లక్ష్మీ నరసింహస్వామి నామంతో మారుమోగినది అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్. మాజీ కోఆప్షన్ మెంబర్ ముజఫర్ రహమాన్. విజయలక్ష్మి వెంకటరెడ్డి దంపతులు. అమంగల్ మార్కెట్ డైరెక్టర్. సి. వెంకటరెడ్డి. అశోక్ సెట్. బొజ్జ రవీందర్ రెడ్డి.బండల అశోక్ రెడ్డి. ఏ రాజేందర్ రెడ్డి. బోయ నరసింహ మురళీ శర్మ. రామ్ వివిధ గ్రామాల భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్‌విప్



**పెద్దేముల్, మే 11, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన కీశే. చిట్టెపు ప్రకాష్‌రెడ్డి తల్లి లక్ష్మమ్మ మృతిచెందిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్‌విఫ్‌పట్నం మహేందర్‌రెడ్డి వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులైన చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులనుఆయన ఓదార్చి తనప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. భాధిత కుటుంబాన్ని పరామర్శించినవారిలోసీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, ఎఫ్ఎస్‌సిఎస్‌చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు కిషన్‌రావు, బుజ్జమ్మ, డివైనర్సిములు, ఆజంఖాన్, సిబ్లీ, బలవంతురెడ్డి, ఎర్ర బాలప్ప, నర్సిములు, ముకుంద్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## హీరో సుధీర్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఖాదర్‌గోరి



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (మే11)** : హీరో సుధీర్‌బాబు జన్మదినం సందర్భంగా ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షుడు ఖాదర్ గోరి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని మణికొండలో నిర్వహించిన సుధీర్ బాబు జన్మదిన వేడుకలలో షాద్‌నగర్‌కు చెందిన ఖాదర్‌గోరి ఆయనను కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమహేష్ ప్రజాసేన అధ్యక్షుడు దిడ్డి రాంబాబు, కృష్ణ మహేష్ అభిమానులు పాల్గొన్నారు.

## టిజి ఎఫ్‌సెట్‌లో 213ర్యాంక్

**జిల్లెడుచౌదరిగూడ,మే, 11,పభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన మందారం విశ్వాక్ టీజీ ఎఫ్‌సెట్‌లో 213స్టెట్ ర్యాంక్ సాధించాడు.ఈసందర్భంగావిశ్వాక్‌ను తల్లిదండ్రులు శ్రీనివాస్, మంజులతో పాటు గ్రామస్థులు అభినందించారు. మున్ముందు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## మదర్స్ డే రోజు ఓ తల్లి ఆవేదన



**శంషాబాద్. మే 11. ప్రభాతవార్త** . మహిళలందరూ మదర్స్ డే వేడుకల్లో సంతోషంగా ఉంటే ఓ తల్లి మాత్రం దాదాపు నెల రోజులుగా తన కూతురు కనిపించడం లేదని పోలీస్ స్టేషన్ ముందు రోధిస్తూ కనిపించింది. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ వద్ద ఈ సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన సాకలి శమంత తన కూతురు 19 సంవత్సరాల భార్గవి కనిపించడం లేదని గత 20వ తేదీ నుండి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న ప్రయోజనం లేదని కన్నీరు పెట్టుకున్నది. దాదాపు 20 రోజుల పాటు పోలీస్ స్టేషన్కు ప్రతిరోజు వచ్చి గంటల తరబడి ప్రాధేయపడుతున్న పట్టించుకోవడంలేదని ఆ గ్రామ మాజీ సర్పంచ్ పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఉప సర్పంచ్ మల్లారెడ్డి. గ్రామ నాయకులు సత్యానందం. గుడాల సిద్దేశ్వర లకు చెప్పుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపించింది. శంషాబాద్ పట్టణంలోని వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న తన కూతురు భార్గవి ఏప్రిల్ 16వ తేదీ నుండి కనిపించడం లేదని ఆమె ఆచూకీ కోసం బంధుమిత్రుల వద్ద వెతికినప్పటికీ కనిపించకపోవడంతో గత నెల 19వ తేదీన శంషాబాద్ ఆర్జీఏ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. నిరక్షరాస్యురాలు నిరుపేద అయిన తన మొర ఎవరు ఆలకించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు అధికారులు వెంటనే స్పందించి భార్గవి ఆచూకీ కనుక్కొని తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి సత్యానందం సిద్దేశ్వర్ కోరారు. భార్గవిని వెంటనే తల్లిదండ్రులకు అప్పగించాలని వారు పోలీసు అధికారులను కోరారు.

## ఎంసెట్‌లో షాద్‌నగర్ విద్యార్థుల ప్రతిభ

**షాద్‌నగర్, ప్రభాతవార్త,మే11** : తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో షాద్‌నగర్‌కు చెందిన పలు కళాశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థిని ఆర్.చందన 1500 ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చందనను అభినందించి స్వీట్లు తినిపించారు. అదేవిధంగా పట్టణంలోని విశ్వభారతి జూనియర్ కళాశాలకు చెందిన స్ఫూర్తి 5841వ ర్యాంకు, శ్రీ భవాని 7169వ ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.శివకుమార్ తెలిపారు.

## కరాచీ బేకరీ పై దాడి చేసిన బజరంగ్దళ్ కార్యకర్తలు

**శంషాబాద్.మే 11. ప్రభాతవార్త.**

భారత్ పాక్ దేశాల మధ్యన ఉద్రిక్తత నెలకొన్న సమయంలో బజరంగ్ దళ్ కార్యకర్తలు శంషాబాద్ లోని కరాచి బేకరీ పై దాడి చేశారు. శత్రు దేశానికి చెందిన కరాచీ పేరుతో ఇక్కడ వ్యాపారం చేయడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరాచీ బేకరీ పేరు తొలగించాలని ఆందోళన నిర్వహించారు. కరాచీ బేకరీ పేరును మార్చి మరో పేరును ఏర్పాటు చేసుకోవాలని హెచ్చరించినప్పటికీ వారు స్పందించకపోవడంతో ఆదివారం పలువురు బజరంగ్ దళ్ కార్యకర్తలు నాయకులు ఆ బేకరీ పై దాడి చేసి బోర్డులను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. తాము కేవలం కరాచీ బేకరీ బోర్డును మాత్రమే తొలగించామని వారి పేరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సంఘటనతో స్థానికంగా కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొన్నది.

# అస్తవ్యస్తంగా మారిన సోషల్ జిమ్ : పట్టించుకోని అధికారులు

**శంషాబాద్,మే11.ప్రభాతవార్త** : బస్తీలలో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ఆహ్లాదాన్ని కల్పించడం కోసం ఏర్పాటుచేసిన సామాజిక జిమ్ లు ఆలన పాలన లేక అధ్వానంగా మారాయి. ప్రతిరోజు వందలాదిమంది యువతి యువకులు చిన్నారులు వయసు పైబడిన వారు సైతం వీటిని వినియోగించుకుని వ్యాయామం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధులతో అన్ని బస్సులలో వీటిని ఏర్పాటు చేశారు . శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఎయిర్ పోర్టు కాలనీ ప్లే గ్రౌండ్ లో దీనిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా మధురానగర్ లో కూడ రెండు చోట్ల ఓపెన్ జిమ్ లను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు . ఈ జిమ్ములలో ఉదయము సాయంత్రము వందలాదిమంది యువతీ యువకులు వృద్ధులు చిన్నారులు వ్యాయామం చేస్తూ తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఉపయోగిస్తున్నారు. కానీ ఈ ప్రాంతంలో ఉన్న ఓపెన్ జిమ్ములలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అవి సమస్యలకు నిలయాలుగా మారాయి. కొన్నిచోట్ల వ్యాయామ పరికరాలను దొంగలు తీసుకెళ్లగా మరికొన్ని చోట్ల పునాదులతో సహా ఊడిపోయాయి. మరికొన్నింటికి మెయింటెనెన్స్ లేక వృధాగా పడిపోయాయి. ఉదయం సాయంత్రం ఓపెన్ జిమ్ములకు వస్తున్న వారు వాటిని చూసి ఉత్సాహం నేరుగారి నిరాశతో వెళ్లిపోతున్నారు. మున్సిపల్ అధికారులుతక్షణమేవీటిని మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



మధురనగర్‌లో అధ్వానంగా మారిన సామాజికజిమ్‌లు

## భక్తి శ్రద్ధలతో లక్ష్మీనరసింహ్మ వేడుకలు



స్వామి వారి వేడుకలో పాల్గొన్న గ్రామస్థులు

**కొందుర్గు,ప్రభాతవార్త,మే11** :శ్రీలక్ష్మీనరసింహ్మాస్వామి జయంతి వేడుకలను మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామిజయంతినిపురస్కరించుకొనిమండల కేంద్రంలో నిలక్ష్మీనరసింహ్మాస్వామిదేవాలయంలోఆదివారం తెల్లవారు జామున ప్రత్యేకపూజలునిర్వహించారు. అనంతరం అభిషేక కార్యక్రమాలు చేపట్టిన నూతన వస్త్రాలు, పూలమాలలతో అలంకరించారు. కొందుర్గు శివారుకు ఉత్తరభాగానగల పెండ్యాల శ్రీ నరసింహ్మ స్వామి ఆలయానికి గ్రామస్థులు తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ చేవెళ్ల కృష్ణయ్య, పూజారులు రాజేశ్వరస్వామి, జంగంరవికుమార్, ఆలయకమిటీనభ్యులు, విశ్రాంతహైకోర్టు న్యాయవాది బాచరాజు,రమేష్‌కుమార్,బీజేపీజిల్లా కార్యవర్గసభ్యుడు ఈసరిసత్యనారాయణ, బసవమని శివశంకర్, గుండుమల్ల సిద్ధేశ్వర్ గౌడ్,పటేల్ ప్రవీణ్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## సన్నబియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం



సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

**నందిగామ వార్త అప్డేట్.**:.సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు, ఆదివారం నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో కొత్తగా చౌక దర దుకాణం ప్రారంభించారు. అనంతరం మీ సేవ నరసింహులు ఇంట్లో ఎమ్మెల్యే సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిరుపేద ఇంట్లోకూర్చునికలిసిభోజనంచేయడంఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకొని లాభపడాలన్నారు. ఈ కార్యక్రమంలోమండల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ సర్పంచ్ రజనిత, వీరేందర్ గౌడ్, సాములయ్య, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, ఎం అన్నాజ కుమార్ గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే శీను,గుండాల వేణు,రాజశేఖర్, దేవేందర్, వడ్డే కృష్ణ,ఆవుల శివ, తదితరులున్నారు.

## లిమ్స్ సేవలు అభినందనీయం



ఎమ్మెల్యేవీర్లపల్లిశంకర్

**నందిగామ మే11ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ వారి జీవితాల్లోవెలుగులు నింపుతున్న లిమ్స్ ఆస్పత్రి సేవలు అభినందనీయమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండలం చేగూరు హై స్కూల్ ఆవరణలో శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్ మరియు బిగ్‌టీవీ వారి సంయుక్త సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత రక్త పరీక్షలు, స్కానింగ్ , నేత్రపరీక్షలు వివిధ జబ్బులకు సంబంధించిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈవైద్య శిబిరంలో లిమ్స్ ఆస్పత్రి డాక్టర్ రామరాజు,మాజీఎంపీపీ శివశంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగానరసింహులు,పసుల బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,దేపల్లె కుమార్‌గౌడ్, బుయ్యని వీరేందర్ గౌడ్, సి నర్సింలు, అన్నాజగౌడ్,మంకాల శ్రీశైలం, ఆవుల శివ, సాలయ్య, దేవేందర్, వడ్డే శ్రీను, వెంకటాచారి,బుగ్గశ్రవణ్, బొమ్మగల నరసింహులు, లిమ్స్ వైద్య బృందం డాక్టర్లు శంకర్ రెడ్డి, బొజ్జం ప్రవీణ్ కుమార్, సంతోష్ కుమార్, రామాంజనేయులు,గోవర్ధన్ రెడ్డి, శ్వేత, నిషిత్ రెడ్డి పాల్గొన్నారు

## ఈనెల 13న పాలిటెక్నిక్ పరీక్ష

**షాద్‌నగర్,ప్రభాతవార్త,మే11:**పాలిటెక్నిక్‌కళాశాలలో2025 సంవత్సరానికిగాను ప్రవేశాలకోసం ఈనెల 13న పాలీసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా సమన్వయకర్త ప్రిన్సిపల్ ఎం.పరమేశ్వర్ ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొత్తం 858 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వారిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 353 మంది, మరో పరీక్షా కేంద్రం రాఘవేంద్ర కాలనీలోని ఠాగూర్ హైస్కూల్‌లో504మందిఅభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థులు అందరు ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని, 11 గంటల తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతించమని, అభ్యర్థులు అందరు హాల్ టికెట్‌లతో పాటు పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్‌లు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

**దుద్యాల్, మే 11, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ు నిలిపివేయ నున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అంసాన్ పల్లి విద్యుత్ కేంద్రంలో మెయింటెనెన్స్ ప నుల కారణంగా అంసాన్ పల్లి, గౌరారం, చిల్ముల్ మైలారం, లింగంపల్లి, నాజ్ ఖాన్ పల్లి, సత్తార్ కుంట తండా, చెట్టుపల్లి తండా, చౌదర్‌పల్లి గ్రామాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ నున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు గమనించాలని సూచించారు.

## ధ్యానహిత హై స్కూల్‌లో కంప్యూటర్ ప్రత్యేక తరగతులు

**షాబాద్,మే11,ప్రభాతవార్త:** మండలంలోని ధ్యానహిత హై స్కూల్ లో కంప్యూటర్‌లో ప్రత్యేకశిక్షణ తరగతులు ఇసు ్తన్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. శిక్షణలో భాగంగా కంప్యూటర్ బేసిక్స్, స్క్రాచ్ ప్రోగ్రామింగ్ పిల్లలకోసం సులభమైన కోడింగ్ పద్ధతులు, ఏఐ సాధనాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పద్ధతిలో చాట్జిపిటి, కన్వా, కాప్‌కట్ వంటి వాటి పై శిక్షణఇన్నున్నట్లు పేర్కొన్నారు. మరిన్నివివరాలకుసెల్: 7995469934ను సంప్రదించాలని కోరారు.